www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 4 సెప్టెంబర్ 2023

5



కోనసీమ

నేడు గద్దర్ సంస్మరణ సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో సెప్టెంబర్4న సోమవారం నిర్వహించనున్న విప్లవ కవి, రచయిత, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని వామపక్షా పార్టీలు, దళిత ఐక్య వేదిక సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక వినయ్ దుర్గ ఫంక్షన్ హాల్ నందు ఈ రోజు మధ్యాహ్నం 3గంటలకు గద్దర్ సంస్మరణ సభను నిర్వహిస్తున్నామని వామపక్ష పార్టీలు, దళిత ఐక్య వేదిక నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, గాలింకి చిట్టిబాబు, వి.భీమా శంకర్, బి.సిద్ధు తెలిపారు. పీడిత ప్రజల గొంతుక గద్దరన్న సంస్మరణ సభకు ఆయన అభిమానులు, మేధావులు, కళాకారులు, దళితులు, ఆదివాసీలు, లాయర్లు, పాత్రికేయులు, బడుగు, బలహీన, మైనార్టీ సోదరులంతా తరలి వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని అన్నారు.

భూగర్భ జలాలు ఉప్పమయం

- అక్రమ ఆక్వా సాగుతో భూగర్భ జలాలు కలుషితం
- తాగునీరు దొరకడం కష్టమే
- తీర ప్రాంతాల్లో మూగజీవులకు తాగునీటి కొరత

ప్రజాశక్తి-రాజోలు

అణువణువూ ప్రకృతి రమణీయతకు నెలవైన 'కోనసీమ' ఆక్వాఃసాగు, చమురు సంస్థల సహజ సంపద వెలికితీత కార్యకలాపాలు, సముద్ర, గోదావరి తీరాల్లో ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు పాడై జలవనరులు తగ్గిపోతున్నాయి. ఇప్పుడవి ఉప్పు మాయమవుతున్నాయి.

కోనసీమలో సాగర తీరం వెంట ఒకప్పుడు ఏ గ్రామం వెళ్లినా అక్కడఊరుమ్మడి చెరువులు, బావుల్లోనూ ఆరోగ్యపరమైన తాగు నీరు వచ్చేది. ఇప్పుడు మానవ తప్పిదాల కారణంగా రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామి డికుదురు, పి.గన్నవరం, అల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోల వరం, అయినవిల్లి మండలాల్లోని సుమారు 130 గ్రామాలు ఉప్పునీటి బారినపడ్డాయి. కోనసీమలో సుమారు 75 గ్రామాల వరకూ ఉప్పునీటి కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. 1550.60 చదరపు కి.మీల్లో దాదాపుగా 890 చదరపు కి.మీ విస్తీర్ణానికి ముప్పు వాటిల్లిందని పర్యావరణ కాలుష్యంపై పరిశోధనలు చేసిన నిపుణులు చెబుతున్నారు.

ఆక్వా చెరువులుగా పంటపొలాలు

ఒకప్పుడు సముద్రం, గోదావరి తీరాలకు 10 కి.మీ వరకూ పంట పొలాలు ఉంటే ఇప్పుడు వాటిని ఆక్వా చెరువులుగా


సఖినేటిపల్లి లో కలుషితమైన భూ గర్భ జలం


మోడు బారిన కొబ్బరి చెట్లు


అంతర్వేదిలో ఉప్పునీటిమయైన నుయ్యి

మార్చేశారు. రాజోలు మండలంలోని చింత లపల్లి మధ్యలోనే రొయ్యల చెరువులు విస్తరించాయి. కోనసీమ వ్యాప్తంగా సుమారు 42 వేల ఎకరాల్లో ఆక్వాసాగు జరుగుతుందని అంచనా. వాటిలో 90శాతం చెరువులకు అనుమతులు లేనప్పటికీ అధికారు లెవరూ పట్టించుకోవడం లేదు. పైగా ఆక్వా సాగు మొత్తం రసాయనాల మీదనే నడుస్తోంది. ఫలితంగా సముద్రతీర ప్రాంతాల్లో 130 గ్రామాల్లో తాగునీటి బావుల్లో నీరు ఉప్పగా మారిందని గ్రామస్తులు చెబు తున్నారు.

ఉప్పునీటి వనరులుగా

కోనసీమలో 15 ఏళ్లక్రితం సముద్రతీరం వెంట ఉన్న గ్రామాల్లోని బావుల్లో మంచినీరు లభించేది. ఇప్పుడు తీరానికి 15 నుంచి 25 కి.మీ దూరాల్లో ఉన్న గ్రామాల్లోని భూగర్భ జలాలు ఉప్పునీటి వనరులుగా మారిపోయాయి. లీటరు తాగునీటిలో 1500 మిల్లీ గ్రాముల కంటే లవణ సాంద్రత ఎక్కువైతే ఆనీరు ఉప్పుగా ఉంటుంది. అదే 2000 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువ లవణ సాంద్రత ఉంటే ఆనీరు వినియోగానికి పనికిరాకుండా పోతోంది. అదే 3 వేల మిల్లీగ్రాముల కంటే లవణ సాంద్రత ఎక్కువ అయితే ఆ భూములు చౌడుబారిన పడతాయని నీటి పరిశోధకులు వై. విజయ్ తెలిపారు.

కోనసీమలోని సుమారు 275 గ్రామాల్లో వివిధ చమురు సంస్థలు తమ అన్వేషణలు, కార్యకలాపాల పేరుతో భూమిని జల్లెడ పడుతున్నాయి. సాధారణంగా సహజ వనరులను వెలికి తీసిన తర్వాత భూములోకి వేరే ద్రవంతో నింపాలి. దీంతో అక్కడ శూన్యం ఏర్పడదు. ఇటీవల కాలంలో వెలికితీత ముగియగానే ఆ భూగర్భంలోని ప్రాంతాన్ని ఖాళీగానే వదిలేస్తున్నారు. దీంతో భూమికి కొద్దిపాటి అడుగుల లోతులో ఉండే మంచినీటి పొరలు దెబ్బతింటున్నాయి. ఎప్పుడైతే మంచినీటి పొరలు దెబ్బతింటున్నాయో అప్పుడు ఆ పొరల్లోకి ఉప్పునీరు ఉబుకుతూ వస్తోంది. తద్వారా భూములన్నీ చవుడు బారుతున్నాయి. ఇలాగే కొనసాగితే భూ, జల కాలుష్యం మితిమీరి కోనసీమ మనుగడ ప్రశ్నార్థకంగా మారే కనిపి స్తున్నాయని కోనసీమ భూగర్భ జలాలపై పరిశోధనలు చేస్తున్న రాజోలు మండలానికి చెందిన రసాయనిక నిపుణులు ఎం.దుర్గా ప్రసాద్ తెలుపుతున్నారు.

తరిగిపోతున్న ఇసుక

గోదావరి లంకల్లో గరుకు ఇసుక తిన్నెల వన్నె క్రమక్రమంగా తగ్గిపోతోంది. కొందరు అక్ర మార్కులు తీరంలోని ఇసుకను తవ్వుకు పోతున్నారు. ఈ కారణంగా భూగర్భ జలాలను కాపాడే ఇసుక తరిగిపోతోంది. ఆ ప్రాంతాల్లోకి ఉప్పునీరు చొచ్చుకుపోతుంది. సముద్ర తీరంలో సుమారు 50 మీటర్ల ఎత్తు ఉన్న ఇసుక తిన్నెలు అక్రమ తవ్వకాలతో 60 మీటర్ల లోతు పారుతున్నాయి. తాగునీటి వనరులు ఉప్పుగా మారుతున్నాయి.

మంచి నీరు దొరకడం కష్టమే



ఇది వరకు తాగునీరు కావాలంటే నుయ్యి తవ్వితే పది అడుగుల్లోనే మంచినీరు వచ్చేది. ప్రస్తుతం భూగర్భ జలాలు కలుషితం కావడంతో సుమారు 30 అడుగుల లోతు పైపు బోరు దించినా మంచినీరు దొరకడంలేదు. ఇదిలాగే కొనసాగితే కోనసీమలోని ప్రజలు గొంతు తడిపేందుకు మంచినీరు కరువే. ఇప్పటికే శివారు ప్రాంతాలలో పాడి పశువులకు నీటి కొరత ఏర్పడింది.సఖినేటిపల్లి మండలం తీర ప్రాంతం మొత్తం భూ గర్భ జలాలు కలుషితం కావడంతో తాగునీటి కొరత ఏర్పడింది.

-గెద్దం బాలరాజు, సఖినేటిపల్లి మండలం

నేటి నుంచి జిల్లాలో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-అమలాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డాక్టర్బిఆర్.అంబేద్కర్కోనసీమ జిల్లా కమిటీ అధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర 4వ తేదీ నుంచి ఈ నెల 8వ తేదీ వరకు జిల్లా అంతటా కొనసాగుతుంది అని జిల్లా కన్వీనర్ జి.మదన్, కో కన్వీనర్ కె.ప్రణీత్ సాయి, ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు కె.శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సెప్టెంబర్ 4న ఉదయం 9:30 గంటలకు హైస్కూల్ సెంటర్ నందు పిడిఎఫ్ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు ఈ సైకిల్ యాత్రను ప్రారంభిస్తారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.అశోక్ సైకిల్ యాత్రలో పాల్గొంటారని తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ యాత్ర ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారు అన్నారు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచిత పంపిణీ చేయాలని భోజన పథకం అమలు చేయాలని , ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని, అమలాపురంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టల్స్ మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్న కాస్మెటిక్ చార్జెస్ రిలీజ్ చేయాలని, రెగ్యులర్ గా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అధ్వాన స్థితిలో ఉన్న వసతి గృహాలు నిర్మించాలని, ఎన్ఇపి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు బోధ నేతల పనులు అప్పగించరాదని వారిపై వేదింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సంగ్రామ సైకిల్ యాత్రలో అనంతరం వచ్చిన సమస్యల పై ఒక సమగ్ర నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పిస్తామని అని తెలిపారు ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్.యువ, సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యంతో నిలిచిన రోడ్డు పనులు

- పూర్తి చేసే వరకూ పోరాటం
- జెఎసి సమావేశం తీర్మానం


తాపేశ్వరంలో సమావేశమైన జెఎసి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి- తాపేశ్వరం రోడ్డు పనులు నిలిచిపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు.

ఆవారం మండలంలోని తాపేశ్వరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జెఎసిసమావేశంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావుతో కలిసి ఆమె మాట్లాడుతూ అధ్వానంగా మారి ప్రమాదాలకు నెలవుగా ఉన్న తాపేశ్వరం-ద్వారపూడి రోడ్డు పూర్తి చేసేవరకూ పోరాటం తప్పదన్నారు. రోడ్డు పనులు సగంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ అలసత్వం వాహనదారుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ రోడ్డు పై రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు, వాహనదారులు రోడ్డుకు రెండువైపులా వున్న గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నప్పటికి అధికారులకు ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లుగా కూడా లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. సోమవారం స్థానిక పెద్దకాలువ వంతెన నుంచి ఇప్పనపాడు వరకు బిక్షాటన కార్యక్రమం, బుధవారం తాపేశ్వరంలో ధర్నా తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జెఎసి సమావేశం తీర్మానించింది. సమావేశంలో జనసేన నాయకులు లీలా కృష్ణ, పలు సంఘాల, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం


వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం పలువురు విరాళాలు అందజేశారని ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. రంగారెడ్డి జిల్లా జీడిమెట్ల చెందిన రుద్రరాజు వెంకట సత్య రామకష్ణ రాజు లక్ష్మి దంపతులు రూ.70 వేలు, రామ చంద్రాపురం చెందిన కె.శరణ్ కుమార్, అనూష సాయి దంపతులు రూ.10 వేలు, గుడివాడ చెందిన జి.గోసాయి,నాగ యోగేశ్వర్ రెడ్డి రూ.10,116, మండలంలోని నార్కెడి మిల్లి గ్రామానికి చెందిన చిన్న మందులు సూర్యకళ దంపతులు రూ.30 వేలు, బిక్క వోలు మండలం కొంకుదురు చెందిన పి.సత్యస్వరూప్ రెడ్డి, మమత నమ్రత దంఎతులు రూ.10, 116 విరాళాలను ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజులకు అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటాలను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక స్పందన కార్యక్రమం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆది వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి సమస్యలను జిల్లా యంత్రాంగం, దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కార మార్గాలు పొందాలని అర్జీదారులకు విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



పరిశ్రమల విద్యుత్ వినియోగంపై పరిమితులు

గృహ వినియోగానికి, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్‌కి చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గృహ విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయానికి ఎట్టి పరిస్థితులలో విద్యుత్ అంతరాయములు ఏర్పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని పర్యవేక్షక ఇంజినీర్ ఆపరేషన్ సర్కిల్ ఎపిఇపిడిసిఎల్ రాజమహేంద్రవరం టివిఎస్ఎన్.మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇందులో భాగంగా పరిశ్రమల విద్యుత్ వినియోగంపై పరిమితులు విధించి గృహ వినియోగానికి నిరంతరం వ్యవసాయానికి తొమ్మిది గంటలు నిరంతరాయముగా 3-ఫేజ్ సప్లై సరఫరా చేయడం కొరకు, ఈ క్రింది విధముగా 5వ తేదీ రాత్రి 12 గంటల నుంచి 15వ తేదీ రాత్రి వరకు 24 గంటల వరకు పరిశ్రమల విద్యుత్ సరఫరాను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి ఆదేశాల మేరకు లోడు నియంత్రిస్తారని తెలిపారు.ప్రస్తుతం వినియోగదారులందరికీ ఎటువంటి విద్యుత్ కోతలు లేవని పేర్కొన్నారు.

పరిశ్రమలు కంటిన్యూస్ ప్రొసెస్.. పరిశ్రమలు వాటి కాంట్రాక్టడ్ మాక్సిమం డిమాండ్ (సిఎండి)లో 70శాతం మాత్రమే విద్యుత్ వాడవలెనని అన్నారు.(24X 7). నాన్ కం.టిన్యూస్ ప్రొసెస్ పరిశ్రమలు పగలు 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల లోపు కేవలం ఒక షిఫ్టును మాత్రమే కొనసాగించవలసి ఉంటుందన్నారు. పవర్ హాలిడే వారములో ఒక రోజు ఈ క్రింది విధముగా డివిజన్ వారీగా అమలు చేస్తారన్నారు.

సోమవారం- జగ్గంపేట డివిజన్, మంగళవారం- కాకినాడ డివిజన్, బుధవారం-పెద్దాపురం డివిజన్, గురువారం-రాజమహేంద్రవరం రూరల్ డివిజన్, శుక్రవారం-అమలాపురం డివిజన్, రంపచోడవరం డివిజన్, శనివారం-రాజమహేంద్రవరం అర్బన్ డివిజన్, రామచంద్రపురం డివిజన్.

ప్రతీ 220/132కె వి సబ్ స్టేషన్లలోవిద్యుత్ సరఫరా పర్యవేక్షించుటకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా పర్యవేక్షణ చేయుచున్నాము. విద్యుత్ సరఫరా యొక్క సమాచారం కొరకు 1912, సంబంధిత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ / ఆపరేషన్ వారిని సంప్రదించవలెనని తెలిపారు.

డివిజన్ స్థాయి అధికారుల ఫోన్ నంబర్లు

రాజమహేంద్రవరం సర్కిల్ ఆఫీస్ -7382299960, రాజమహేంద్రవరంటౌన్ డివిజన్- 9440812585, రాజమహేంద్రవరం రూరల్ డివిజన్-7382585487, కాకినాడ డివిజన్- 9440812586, పెద్దాపురం డివిజన్- 8333818099, జగ్గంపేట డివిజన్-9440812589, అమలాపురం డివిజన్- 9440812588,రామచంద్రపురం డివిజన్ - 9440812587, రంపచోడవరం డివిజన్-7382585554

అత్యవసర మెయింటెనెన్స్ చేయడానికి, బ్రేక్ డౌన్స్, ఫుజ్ ఆఫ్ కాల్స్ చేయడానికి సిబ్బందిని 24X 7 గంటలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా మానిటర్ చేస్తున్నారని అన్నారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించవలసినదిగా పర్యవేక్షక ఇంజినీర్, ఆపరేషన్ సర్కిల్, ఎపిఇపిడిసిఎల్ రాజమహేంద్రవరం వారు కోరుతున్నారు.

విద్యార్థినికి 'గుడ్‌సీడ్' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న రమణారావు

ఉన్నత చదువు చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థినికి అమలాపురం నియోజకవర్గ వైసిపి యువజన నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. చల్లపల్లి ఊర పేటకు చెందిన గంటి జానకి గోడి గురుకుల పాఠశాలలో ఇంటర్ బైపిసి గ్రూపు ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించింది. బిఎస్సి ఫిషరీస్ కోర్సు చదవాలని జానకికి ఆసక్తి ఉండడంతో ప్రైవేటు కళాశాలలో దరఖాస్తు చేసింది. అయితే ఆ కోర్సు చదవాలంటే నాలుగు సంవత్సరాలకు గాను రూ.1లక్షా 60 వేలు ఖర్చు అవుతుంది.అంత ఆర్థిక స్థోమత జానకి కుటుంబానికి లేకపోవడంతో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు ను ఆశ్రయించారు.స్పందించిన రమణారావు తక్షణం జానకి ఉన్నత చదువు కోసం రూ.40 వేలు చెక్కు అందజేసి చదువు పూర్తి చేసేందుకు కావలసిన మిగిలిన ఆర్థిక సాయం ను జానకికి అందించనున్నట్టు రమణారావు తెలిపారు. జానకి, ఆమె కుటుంబ సభ్యులు రమణారావుకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంటా లక్ష్మీప్రసాద్, కాట్రు మధు, రొక్కాల బాబి, హేమంత్, బుజ్జి, నేరేడుమిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి..

కపిలేశ్వరపురం కపిలేశ్వరపురం మండలంలోని మాచర గ్రామంలో బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వాసంశెట్టి మణికంఠకు రూ.25 వేలు అందజేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా కోరుమిల్లి జన సేవాదళ్ ,మాచర జనసేన సైనికులు ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని అందించినట్లు ఆదివారం వారు తెలిపారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మండపేట

సెప్టెంబరు5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జమాతే కార్యాలయంలో 'జమాతే' ప్రత్యేకంగా ప్రచురించిన పోస్టర్ ను పలువురు ఆదివారం ఆవిష్కరించారు. పలువురు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంత రం మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి నైతిక సమాజ నిర్మాణంలో భాగస్వాములయ్యే విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలు శ్లాఘనీయ మని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రత్యేకించి తయా రు చేసిన పోస్టర్లు, గ్రీటింగ్ కార్డులను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమం లో జమాతే నాయకులు అబులాల, షరీఫ్, అమిర్, షహీద్, ఇబ్రహీం, ఫారుఖ్, నజీర్, కమాల్ పాల్గొన్నారు.


పవన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఘనంగా నల్లా పవన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముఖ్య సలహాదారులు నల్లా పవన్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా జరిగాయి ముఖ్య అతిథులుగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్, సెక్రటరి కొమ్మూరి వెంకట ప్రసాద్, టెజరర్ దొమ్మేటి సాయి బాబు, ముఖ్య సలహాదారులు కంచిపల్లి అబ్బులు, ఛాంబర్ ఫౌండర్ గోకరకొండ హరిబాబు, సలహాదారులు చింతలపూడి సత్తిబాబు, రేకపల్లి సూరిబాబు తదితరులు పాల్గొని పవన్‌ను సత్కరించారు. అనంతరం కేకు కటింగ్ చేసి అభినందనలు తెలిపారు.

మామిడికుదురు నల్లా పవన్ చార్టిబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రసంశనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు అప్పనపల్లి లో తులా బ్రహ్మాజీ ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి నల్లా పవన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పవన్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెదపట్నంలంక సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్, లూటుకుర్రు సర్పంచ్ అడబాల తాతకాపు, తులా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా శ్మశాన వాటిక

నిరసన తెలిపిన 'జనసేన'

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురులో గల శ్మశాన వాటిక వద్ద అంత్యక్రియలు జరుపుకోవడానికి వీలు లేకుండా, గ్రామంలోని చెత్తనంతా తీసుకొచ్చి వేస్తున్నారంటూ స్థానిక జనసేన నాయకులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. శ్మశానవాటిక ను డంప్ యార్డ్‌గా మార్చేశారని, ఎవరైనా అంత్యక్రియలు ఇక్కడ నిర్వహిద్దామన్నా దుర్గంధ నెలకొండటంతో, దూరంగా ఉన్న సోంపల్లి వెళ్లి దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నాలుగు సామజిక వర్గాలకు సంబంధించిన ఈ శ్మశాన వాటికలో ఏ ఒక్కరి మృత దేహాన్ని ఖననం చేసే వీలు లేకుండా పోయిందన్నారు. శ్మశాన వాటిక చేరువలోనే ఆర్‌బికె, గ్రామ సచివాలయాన్ని నిర్మిస్తున్నారన్నారు. వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రుద్ర శ్రీను, మట్టా సత్తిబాబు, సర్కిల్ రాజా అబ్బాస్, కటకంశెట్టి కృష్ణ, బత్తుల శేఖర్, వన్నెంరెడ్డి సాగర్, కోలా సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నవోదయ'కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం


మండలం లోని ర్యాలి అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నవోదయ ఉచిత శిక్షణా తరగతులను ఆదివారం స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ప్రముఖ మనస్తత్వవేత్త మరియు ఉపాధ్యాయుడు శ్యామ్ జాదూగర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచి ఉన్నత చదువులు చదివేటట్లుగా చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులలో పాల్గొన్న చిన్నారులకు ఉచితంగా మెటీరియల్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌తో గ్యారంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్య్రక్రమంలో పాల్గొని టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రవేశ పెట్టే వివిధ సంక్షేమ కార్యక్రమాలపై బాండ్ పత్రాలను ప్రజలు అందజేశారు.

మండపేట మండపేట పట్టణంలోని తొమ్మిదవ వార్డ్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్‌తో గ్యారెంటీ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. వార్డులోని రజకపేట రామాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. 2024 సంవత్సరంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను బాండ్ రూపంలో ప్రజలకు వివరించారు. కార్యక్రమ లో 9 వ వార్డు కౌన్సిలర్ చంద్రుడు చిన్న చౌదరి, కనపర్తి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **అంబాజీపేట** బాబు ష్యూరిటీ ..భవిష్యత్‌తో గ్యారంటీ బాబు ష్యూరిటీ 45 రోజులు కార్యక్రమంపై పుల్లేటికుర్రు లో ఆదివారం గ్రామ శాఖ అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లకు, అవగాహన సమావేశం జరిగింది. క్లస్టర్ ఇంఛార్జి, మాజీ ఎంపిపి


సంక్షేమ కార్యక్రమాల బాండ్‌ను అందజేస్తున్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల


అల్లవరంలో ఇంటింటికీ తిరిగి బాండ్ పత్రాలను అందజేస్తున్న టిడిపి నాయకులు

డివివి.సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు సంపద సృష్టిస్తూ పథకాలు అమలు అభివృద్ధి విషయమై ప్రజలకు తెలియజేయాలన్నారు. మినీ మేనిఫెస్టో వివరిస్తూ ష్యూరిటీ బాండ్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు పంపినీడి రాంబాబు, యూనిట్ ఇంఛార్జి ఆకుల సూరిబాబు, దాసరి శ్రీనివాసరావు, యనమదల రాజబాబు, పెదపూడి శ్రీనివాసరావు, గ్రామ శాఖ కార్యదర్శి దొమ్మేటి సురేష్, పెట్టా కష్ణ, గుత్తుల నాగరాజు, నేదునూరి వెంకటరమణ మరియు బూత్ కమిటీ కన్వీనర్ లు పాల్గొన్నారు. **అమలాపురం(అల్లవరం)** బాబు ష్యూరిటీ భవిష్యత్‌తో గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అల్లవరం గ్రామంలో మూడవ రోజు ఆదివారం టిడిపి మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు ఇంటింటికి తిరిగి ఆ పార్టీ ప్రభుత్వం వచ్చాక ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధిని వివరించి, అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు హామీ పత్రాలను అందించారు. అన్నదాత, యువగళం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికీ కుళాయి వంటి లబ్ధితో టిడిపి భరోసా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీరామ్ యూనిట్ ఇంఛార్జి రాసూరి రాంబాబు, 134 బూత్ కన్వీనర్ మట్టపర్తి నరసింహమూర్తి ,కొప్పిశెట్టిసత్యనారాయణ, వాసర్ల ఈశ్వరరావు, మట్టపర్తి ధర్మరాజు, కొప్పిశెట్టి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మోటార్ సైకిళ్ల దొంగల అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తాళాలు వేసి ఉన్న మోటారు సైకిళ్లను అర్ధరాత్రి సమయంలో అపహరించుకుపోతున్న దొంగలను సిసి కెమెరాల ఆధారంగా ఇంద్రపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొంతకాలంగా ఇంద్రపాలెం, చీడిగ, రేపూరు, కొవ్వాడ గ్రామాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. చోరీ చేసిన మోటార్ సైకిళ్లను ఆదివారం తెల్లవారుజామున కాకినాడ మెయిన్ రోడ్డులోని మార్కెట్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విచారణ చేపట్టి నిందితులపై కేసును నమోదు చేసి కఠినంగా చర్యలు చేపట్టాలని బాధితులు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

పోలవరం కాలువలో మహిళ మృతదేహం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరం గ్రామంలో పోలవరం కాలువ పంప్ హౌస్ లాకుల వద్ద ఆదివారం ఒక మహిళ మృతదేహం లభ్యమయింది. కిర్లంపూడి ఎస్ఐ ఉమా మహేశ్వరరావు తెలిపిన వివరాలివి. బూరుపూడి గ్రామానికి చెందిన కరణం రమాదేవి (26) భర్త మద్యానికి బానిసవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోందన్నారు. రమాదేవికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమాదేవి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



ధ్వంసమైన బోటు

రాళ్లను ఢీకొని బోటు బోల్తా...

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

అమీనాబాద్ రేవు వద్ద రాళ్లను ఢీకొని బోటు బోల్తా పడడంతో బోటు ధ్వంసమై సుమారు రూ.పది లక్షల ఆస్తి నష్టం వాటిలినట్లు బోటు యజమాని తెలిపారు. ఉప్పాడకు చెందిన కారే చిన్నబ్బాయికు చెందిన బోటుపై శనివారం కొంతమంది మత్స్యకారులు వేటకు వెళ్లారు. వేట ముగించుకుని సాయంత్రం వచ్చి అమీనాబాద్ రేవు వద్ద బోటుకు లంగర్ వేసి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం వచ్చి చూసేసరికి. బోటు మొత్తం ధ్వంసం అయి ఉంది. మినీ హార్బర్ ఏర్పాటుకు ఇటీవల సముద్రానికి అడ్డుగా రాళ్ల వెయ్యడంతో అలల ఉధతి ఎక్కువగా ఉండడంతో లంగర్ తాడు తెగి బోటు వెళ్లి రాళ్ల గట్టును ఢీకొట్టింది. దీంతో బోటు ధ్వంసమైందని స్థానిక మత్స్యకారులు తెలిపారు. ధ్వంసమైన బోటును జెసిబి సహాయాలతో ఒడ్డుకు తీసుకువచ్చారు. ఇటీవల కాలంలో అమీనాబాద్ రేవు వద్ద అలల ఉధతికి ఎన్నో బోట్లు ధ్వంసమయ్యాయి దీన్ని గమనించి బోట్లు ధ్వంసం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కాట్రేనికోన

కందికుప్ప గ్రామ శివారులో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని సమాచారంతో ఎస్ఐ టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి నుంచి రూ.55,500 నగదును మరియు 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మరో నలుగురు నిందితులు పేకాట శిబిరం నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఐ పోలవరం

కొమరగిరి 216వ జాతీయరహదారి పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లంక సురేంద్ర వంశీశ్రీ(21) మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలుఇవి.. యానాం నుంచి బైక్ మీద ఇంటికి వెళుతుండగా కొమరగిరి ఇటుకల బట్టీ సమీపానికి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న ఆటోని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న సురేంద్ర వంశీశ్రీ మృతి చెందినట్లు ఐ.పోలవరం ఎస్ఐ సి హెచ్.రాజేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో ఆదివారం వ్యక్తి మృతి చెందాడు. అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామంలో చెరువులో ఏరియేటర్ల మరమ్మతులకు గురికావడంతో రిపేరు చేస్తున్న సమయంలో పొలం లో పని చేస్తున్న సుంకర త్రిమూర్తులు ఏరియేటర్ పైకి లేపడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి అల్లవరం పోలీసులు చేరుకుని కేసు విచారణ చేస్తున్నారు.



అదుపుతప్పి పక్కకు ఒరిగికిపోయిన ఆర్‌టిసి బస్సు

అదుపు తప్పిన ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-అయినవిల్లి

తొత్తరమూడి రోడ్డులో ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి కొబ్బరి తోటలోకి ఒరిగిపోయిన తొత్తరముడి లో చోటుచేసుకుంది. వివరాలు ఇవి.. మురమళ్ళ నుంచి వయా ముమ్మిడివరం, తొత్తరమూడి మీదుగా రావులపాలెం వెళుతున్న బస్సు తొత్తరమూడి వద్ద గుంతలు ఏర్పడి రోడ్లు సరిగా లేకపోవడంతో అదుపుతప్పి కొబ్బరి తోటలోకి ఒరిగిపోయింది. దీంతో కొబ్బరి చెట్లు అడ్డు రావడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు

పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి

జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి





ప్రజాశక్తి-అమలాపురం

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని పంచాయితీల్లో పారిశధ్యం, తాగునీటి సౌకర్యాలు పైనే ప్రధానంగా దృష్టి సారించామని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయితీ అధికారి కృష్ణకుమారి అన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించి కొన్ని కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పారిశుధ్యంపై ఎటువంటి చర్యలు తీసుకంటున్నారు.

జిల్లాలోని అన్ని పంచాయితీల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, డ్రైనేజీల క్లీనింగ్ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించేందుకు ప్రభుత్వం 'మనం మన పరిశుభ్రత' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం పై ప్రత్యేక దష్టి సారించాము. ప్రతి గ్రామంలో కూడా క్లాప్ మిత్రల సహాయంతో ప్రత్యేక శానిటేషన్ చర్యలు చేపట్టాము.

తాగు నీటి సరఫరాపై ఎటువంటి చర్యలు చేపట్టారు.

జిల్లాలో వేసవికాలంలో తప్ప తాగునీటి సమస్య పెద్దగా లేదు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో సిపిడబ్ల్యూఎస్ స్కీమును జిల్లాలో పలు గ్రామాల్లో అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారానే జిల్లాలోని అమలాపురం మండలం పేరూరు చిందాడగరువు గ్రామాల నుండి పైప్ లైన్లు ద్వారా 30 గ్రామాలకు పైగా తాగునీటి ని అందిస్తున్నాం.

అలాగే పిడబ్ల్యూఎస్ స్కీం లో భాగంగా పంచాయతీలోనే మోటర్ల ద్వారా భూగర్భ జలాలు తోడుకొని వాటిని శుద్ధి చేసి త్రాగునీరు అందించడం జరుగుతుంది.గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పెద్దలు, వార్డు సభ్యుల సహకారంతో గ్రామ సభలు జరిపి జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ త్రాగు నీటి వనరులను సంరక్షించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. క్షేత్రస్థాయిలో త్రాగు నీటి పైపులు మరమ్మతులు, మంచినీటి పథకం ట్యాంకులు పరిశుభ్రత, త్రాగునీటి పరీక్షలు జరుపుతున్నాం. సచివాలయ సిబ్బంది ద్వారా ఇది నిరంతరంగా జరుగుతుంది.

పన్నుల వసూళ్లు ఎలా జరుగుతున్నాయి?

జిల్లాలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివద్ధికి సహకరించాలి. పన్నుల రూపేణా జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 90 శాతం పన్నులు వసూలు అయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను వసూలుకు డిమాండ్ నోటీసులు జారీ చేసే పనిలో సిబ్బంది ఉన్నారు. పన్నులను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

వీధిలైట్ల నిర్వహణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

వీధి లైట్ల నిర్వహణ పట్ల కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఫిర్యాదులు కూడా చాలా ప్రాంతాల నుండి వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వెలగడం, మరికొన్ని ప్రాంతాల్లో వెలగక పోవడం, చాలా చోట్ల వెలుగుతూనే ఉండడం వంటి సమస్యలు వస్తున్న నేపథ్యంలో స్థానిక పంచాయితీ, సచివాలయ సిబ్బందే నిర్వహణ బాధ్యతలు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తాం .విద్యుత్తు విడి పరికరాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది.వీధిలైట్లు సమస్యలు వచ్చిన వెంటనే పరిస్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

14, 15వ ఆర్థిక సంఘం నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారు.

14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి గడువుని ప్రభుత్వం మరో ఏడాది పాటు పెంచింది. 14వ ఆర్థిక సంఘం నిధులు ఫ్రీజ్ చేసి మళ్లీ రిలీజ్ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గైడ్ లైన్స్ ప్రకారం సిఎఫ్ఎంఎస్ విధానంలో ఖర్చు చేస్తాం. పంచాయితీలకు ఉన్న విద్యుత్తు బకాయిలను చెల్లించే విధంగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. మిగిలిన నిధులను గ్రామ పంచాయితీ అభివద్ధి ప్రణాళిక ప్రకారం త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం నిర్వహణ, సిసి రోడ్లు బరేల్ గ్రౌండ్ ల అభివద్ధికి ఖర్చు చేయాల్సి ఉంది.

ఓటు హక్కు ప్రజాస్వామ్య వజ్రాయుధం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, బాధ్యతగా వినియోగిస్తే సమాజానికి, భావితరానికి మేలు జరుగుతుందని యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్ల వయసు నిండే యువతకు ఓటు నమోదు చేస్తున్నందున సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఓటర్ లిస్ట్‌లో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవడం లేకపోతే ఓటు చేర్పించుకోవడం ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడి బాధ్యతన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యనమల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న న్యాయవాది రామం



అలరించిన నృత్య నీరాజనం

అలరించిన నృత్య నీరాజనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చిన్నారులు చేసిన నృత్యాలతో కాకినాడ నగరం పులకించింది. సుమారు 650 మంది విద్యార్థులతో 42 నాట్యసంస్థలతో ఆనెం లక్ష్మణరావు నృత్యనీరాజనం ఘనంగా నిర్వహించారు. కాకినాడ దంటు కళక్షేత్రంలో నిర్వహించిన ఈ నృత్య నీరాజనం అలరించింది. నాట్యరంగంలో ప్రసిద్ధులైన నృత్య సమాఖ్య కాకినాడ అధ్యక్షులైన నాట్యాచార్య ఒవిఎన్.వరప్రసాద్, సేవారంగంలో ప్రపంచ తెలుగుసేన అధ్యక్షుడు పిఎస్ఎన్.మూర్తి, నాగపూర్, కళారంగానికి ప్రతీకగా ప్రముఖ రూపశిల్పి శ్రీరామును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు గట్టి సత్యన్నారాయణ, సిఎన్.మూర్తి, బుద్దాల వెంకటరామారావు, లింగమల్లు కృష్ణమూర్తిగారు తదితరులు పాల్గొన్నారు. నత్యసమాఖ్య సభ్యులందరితో కలిసి అనేక మందికి నాట్యసంస్థలకు ప్రసాద్ అభినందనలు తెలిపారు.

టిడిపిలోకి మాజీ సర్పంచ్ నారాయణస్వామి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని వికె.రాయపురం మాజీ సర్పంచ్ కుర్రా నారాయణస్వామి (రాజు) సుమారు 200 మంది తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం రాత్రి కాకినాడ రూరల్ శివారు అచ్చంపేట వద్ద టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో రాజు తన అనుచరులతో టిటిపిలో చేరారు. రాజు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో వికెరాయపురం సర్పంచిగా, సొసైటీ అధ్యక్షునిగా పనిచేశారు. గత ఎన్నికలకు ముందు టిడిపి వీడారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఉన్నారు.ఠ

ఉపాధ్యాయుడు దొరబాబుకు 'మెరిటోరియస్' అవార్డు

ప్రజాశక్తి-కడియం

దుళ్ల నెంబర్-1 ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయుడు దొరబాబు ఫిలంత్రోఫిక్ సొసైటీ ఇండియా వారు అందజేసే మెరిటోరియస్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరం ఎల్ఐసి ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, కాకినాడ ఆర్‌జెడి నాగమణి, రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు చేతుల మీదుగా ఈ అవార్డును దొరబాబు అందుకున్నారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల పట్ల అత్యధిక శ్రద్ధ కనపరుస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించే ఉపాధ్యాయులను ఈ అవార్డుకు ఎంపిక చేస్తామని ఫిలంత్రోఫిక్ సొసైటీ ఇండియా అధ్యక్షులు అద్దంకి రాజా తెలిపారు. అవార్డుకు ఎంపికైన మాస్టారును ఎంఇఒ లజపతిరాయ్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరు శ్రీనివాస్ మాస్టర్, ప్రధానోపాధ్యాయుడు గెడ్డం ఆనంద్, పిఎంసి ఛైర్మన్ గోపి వెంకటరామ బ్రహ్మం, గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, దుళ్ళ గ్రామ వైసిపి అధ్యక్షులు తాతపూడి బాబి తదితరులు అభినందించారు.



ఉపాధ్యాయుడు దొరబాబుకు పురస్కారం అందజేస్తున్న ప్రముఖులు



నియామక పత్రం అందిస్తున్న జివి.శ్రీరాజ్

జాబ్ మేళాకు 700 మంది హాజరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని రాజీవ్ గాంధీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన మేగా జాబ్ మేళ లో వివిధ కంపెనీలకు సుమారు 700 మందికి పైగా విద్యార్థులు ఎంపికయ్యారు.

ఈ జాబ్ మేళాను విద్యా సంస్థల ఛైర్మన్ జివి హర్షకుమార్, టిడిపి నాయకుడు ఆదిరెడ్డి వాసు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసుత రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం కష్టతరమైనదని, అందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మంచి ప్రతిభను కనబరిచి ఉద్యోగం లో పని అనుభవం సంపాదించుకోవాలని సూచించారు. ఈ మెగా జాబ్ మేళా రాజీవ్ గాంధీ విద్యాసంస్థలతోపాటు జీజామ్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళలో ప్రముఖ కంపెనీలు విప్రో, గన్ ఫ్యాక్ట్, టెలి ఫేర్ఫార్మెన్స్, హైలెట్ టెక్నాలజీ, టేక్ వే సాఫ్ట్ వేర్, ముత్తూట్ గ్రూప్, త్రీజీ హైయర్ సర్వీస్, బిట్స్ సాఫ్ట్ సొల్యూషన్స్ తదితర 55 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ కళాశాల డైక్టర్లు జి.వి.శ్రీరాజ్, జివి సుందర్ పాల్గొన్నారు.

ముగిసిన జూనియర్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్, ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన అమలాపురం మండల స్థాయి జూనియర్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ ముగింపు వేడుకలు అమలాపురం స్థానిక ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ నందు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం వల్ల చదువులో కూడా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. అండర్-11, అండర్-13, అండర్-15 మూడు విభాగాలలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరకూ ఆర్‌డిఒ అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులను అందజేశారు. ఇటువంటి టోర్నీని విజయవంతంగా నిర్వహించిన కోనసీమ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధికారులకు, ఆఫీసర్ క్రియేషన్ క్లబ్ టీమ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మెట్ల సూర్యానారాయణ, రంకిరెడ్డి విశ్వనాథ్, రంగమణి, పి.జాన్ పాల్, యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, పుత్సా కృష్ణ కామేశ్వర్, పి.రాజా, మాధవి, టి. సత్యనారాయణ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో ఆర్‌డిఒ తదితరులు



పిడుగుపాటుకు కాలిపోయిన పాకలు

పిడుగుపడి రెండు గేదెల మృత్యువాత

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని అమజూరు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు మూడు పాకలు పూర్తిగా కాలిపోయాయి. వాటిలో గల రెండు గేదెలు చనిపోగా, మరొక గేదె తీవ్ర గాయాల పాలైంది. ఈ పాకలు మేడిశెట్టి ప్రసన్న కుమార్, మేడిశెట్టి శివప్రసాద్‌కి చెందినవి. రామచంద్రపురం ఫైర్ సిబ్బంది వెళ్లి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు రూ.3లక్షల30వేల ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా.

మోటార్ సైకిల్ సీజ్.. వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మోటార్ సైకిల్ వేగంగా నడపడంతో పాటు సైలెన్సర్ లేకుండా రాత్రి సమయంలో బండిని నడిపి ప్రజలను భయభ్రాంతులను గురిచేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సంఘటన ర్యాలి గ్రామంలో చోటుచేసుకుంది వివరాలివి.. గ్రామానికి చెందిన మెర్ల సాయికృష్ణ శనివారం రాత్రి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా మోటార్ సైకిల్‌ను నిర్లక్ష్యంగా నడపడం, సైలెన్సర్ను తీసి వేగంగా వాహనాన్ని నడిపాడు. దీంతో సాయి కృష్ణపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గృహ విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయ వినియోగదారులకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎపి ఇపిడిసిఎల్ ఎస్ఇ(ఆపరేషన్స్) ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ చర్యల్లో భాగంగా పరి శ్రమల విద్యుత వినియోగంపై పరిమితులు విధించనున్నామ న్నారు. సెప్టెంబర్ 5 నుంచి 15 వరకూ పరిశ్రమల విద్యుత్ సరఫరాలో లోడును నియంత్రి చనున్నామని తెలిపారు. కంటి న్యూస్ ప్రాసెస్ పరిశ్రమలు వాటి కాంట్రాక్టడ్ మాక్సిమం డిమాండ్ (సీఎండీ)లో 70 శాతం మాత్రమే వాడాలన్నారు. నాన్ కంటిన్యూస్ ప్రాసెస్ పరిశ్రమలు పగలు 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకూ ఒక షిఫ్టును మాత్రమే కొనసాగించాల్సి ఉం టుందన్నారు. సోమవారం జగ్గం పేట డివిజన్, మంగళవారం కాకినాడ డివిజన్, బుధవారం, గురువారం పెద్దాపురం డివిజన్, శు క్రవారం రాజమహేంద్రవరం డివిజన్, అమలాపురం డివిజన్, రంపచోడవరం డివిజన్, శని వారం రాజమహేంద్రవరం అర్బన్ డివిజన్, రామచంద్రపురం డివి జన్‌లో లోడ్ రిలీఫ్ ఇస్తామన్నారు. సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ సరఫరా సమాచారం మేరకు 1912, సంబంధిత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్(ఆపరేషన్)ని సం ప్రదించాలన్నారు. రాజమహేంద్ర వరం టౌన్ డివిజన్(7382299960, 9440812585), రాజమ హేంద్రవరం రూరల్ డివిజన్ (738258548, 9440812586), కాకినాడ డివి జన్(8333818099, 9440812589), పెద్దాపురం, జగ్గంపేట, అమలాపురం డివిజన్ (9440812588, 9440812587), రామచంద్రపురం డివిజన్, రంప చోడవరం డివిజన్ (7382585554) నెంబర్లను సంప్రదించాలన్నారు.

యానాం వార్తలు



ర్యాలీని ప్రారంభించిన ఆర్‌ఎఒ మునిస్వామి

డ్రీమ్స్ విద్యార్థుల స్వచ్ఛతా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

యానాం డ్రీమ్స్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం స్వచ్ఛతా పఖ్వాడ ర్యాలీని నిర్వహించారు. స్థానిక పరిపాలనాధికారి మునిస్వామి ఆయన కార్యాలయం వద్ద ర్యాలీని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు యానాం పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం - పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ శేరు వెంకట రమణ, మేనేజర్ గంగాధరవర్మ, ప్రధానోపాధ్యాయురాలు మాథ్యూస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న దొరబాబు

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

కట్టమూరులోని కేశవ పట్టాభి రామస్వామి ఆలయ పునర్నిర్మానానికి ఆదివారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు శంకుస్థాపన చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పురాతనమైన ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో దేవస్థానం నిధులు రూ.10 లక్షలు, సర్వ శ్రేయోనిధి రూ.90 లక్షలు మొత్త రూ.కోటితో వ్యయంతో పునర్ నిర్మిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఎంపిటిసిలు నల్లల సూర్య కుమారి, యు.ప్రసాద్, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఆలయ ఛైర్మన్ మేడిది వెంకట రామారావు, చల్లా చిన్న వీర్రాజు, బిక్కిన శేషవీర కుమారి, పెద్దింటి వెంకట నరసింహాచార్యులు, ఎలిశెట్టి నాని, ఏలేటి సుబ్బారావు పాల్గొన్నారు.

ఆర్‌బి.పట్నంలో ధ్వజస్తంభ ప్రతిష్ట

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయభూపాలపట్నంలో వినాయకుని ఆలయం వద్ద ఆదివారం జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరు దొరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు ముత్యాల రాజబ్బాయి, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఎంద్రు సత్తిబాబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.